# కథావేదిక

**మంచి కథల్ని మళ్ళీ మళ్ళీ చదువుకోవడం కోసం కథలన్నింటినీ ఒకే గుత్తిగా అందిస్తున్నాం**


సుబ్బారావుకు ఓరోజు ఓ ఆలోచన వచ్చింది. అంటే రోజుకు ఒక ఆలోచనే అతనికి వస్తుందని కాదు. ఆ రోజు ఓ ప్రత్యేకమైన ఆలోచన మామూలు ఆలోచనలకు భిన్నంగా వచ్చింది.

"తను ఎందుకు కారు కొనకూడదు?"

కారు ఒకప్పుడు గగన కుసుమం. కేవలం ధనవంతులకే అందేది. కానీ నేడు మధ్య తరగతి మానవుడు కూడా కొనుక్కుంటున్నాడు. కారణం సులభ వాయిదాలు, వడ్డీరేట్లలో తరుగుదల.

ఈనాడు అవసరంలేని వెధవ కూడా కారు కొనుక్కుని కారం కారం చూపులు విసురుతున్నాడు.

రెండు ఆదాయాలున్నవాడు వెనకా ముందు ఆలోచించకుండా ఓ కారు కొని పారేస్తున్నాడు.



ఇంకా కొందరు కారులోనే పిల్లకాయలను స్కూళ్లల్లో దింపడం, ఆ తరువాత కారును తమ ఆఫీసుకు తెచ్చుకుని సాయంత్రం దాకా దాన్ని పార్కు చేయడం, తిరిగి ఇంటికి తీసుకురావడంలాంటివి చేస్తున్నారు.

అస్సలు తనకేం తక్కువైందని కారు కొనకుండా ఉండాలి. తనకు కారు లేదని అవతలి వెధవ ఎందుకు కారుకూతలు కుయ్యాలి!

లేడికి లేచిందే పరుగుచందాన వెంటనే కారు కొనే ఆలోచన అమలు పెట్టదల్చుకున్నాడు.

తన మిత్రులదగ్గర కార్ల రకాలు, వాటి ఖరీదులు విచారించడం మొదలెట్టాడు.

సుబ్బారావు కదన కుతూహలంతో వాటి వివరాలు అడుగుతూ వుంటే అతని మిత్రులు నోరెత్తకుండా వినడమే కాకుండా గుడ్లప్పగించి చూసారు.


"ఏమిటి మన సుబ్బారావే కారు కొనడం!"

"అమ్మో! ఎంగిలి చేత్తో కాకిని తోలంగా ఎవరూ చూడలేదు"

## ఉత్ప్రేరకాలు



కొన్ని సినిమాలు హిట్ కావాలంటే ఐటెంనెంబర్ సాంగ్స్ దోహదం చేస్తాయి. కొత్తదనంతో కూడిన కథల్లో సైతం ఇవి కన్పిస్తున్న రోజులివి. 'మై బాలీవుడ్ బ్రైడ్'తో జనం ముందుకి వస్తున్న అందాలభామ కాశ్మీరాషా తన నటన గురించి ఎంతో సంతృప్తితో ఉంది. ఇండో-హాలీవుడ్ ప్రాజెక్టుగా రూపుదిద్దుకుంటున్న ఈ చిత్రం రెండు దేశాల సంస్కృతుల్ని ప్రతిబింబించగలదని భావిస్తున్నారు. ఈమె భర్త బ్రాడ్ లిస్టర్మన్, ఐటీ వ్యాపారవేత్త వివేక్ వాద్వా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.




"పిలిచి పట్టెడు భిక్షం ఎవరికీ పెట్టగా ఎవరూ చూడలేదు. అటువంటిది కారు కొంటాడా బేకారు వెధవ?"

"కనీసం కడుపుకు కూడా తిండి తినడు. మరి దానికేం పోయిస్తాడు? నీళ్లతో నడుస్తుందనుకుంటున్నాడా పిచ్చి సన్నాసి"

"అయినా ఈ వయసులో కారేమిటి? ఏదో బైకుందిగా దానిమీద ఏడవచ్చుగా అతని పిచ్చిగాకపోతే" కొందరు గుసగుసలాడుకున్నారు.

"కారుంటే ఎండకు, వానకు తడవకుండా ఎండకుండా ఎంచక్కా తాము పోవాల్సిన చోటుకు పోవచ్చు"

'ఈ ఆటోలకోసం, రిక్షాల కోసం ఎదురు చూడనక్కర్లేదు. వారితో బేరసారాలు చేయాల్సిన పని ఉండదు" సుబ్బారావు స్వగతించాడు.

సుబ్బారావుకు డబ్బారావు అనే స్నేహితుడున్నాడు. అతని అస్సలు పేరు డి.అప్పారావు.

అంటే డప్పారావు. అది కాస్త ప్రజల నోట్లో పడి అక్షరాలా తారుమారై డబ్బారావు అనే పేరు స్థిరపడిపోయింది. అతని సలహా కూడా తీసుకుందామని తను ఎంక్వయిరీ చేసిన 'మేకులు', 'ధరలు' వివరించి చెప్పాడు. డబ్బారావు తన సలహాను వివరించాడు.

"ఒట్టి తిక్కవాడిలా ఉన్నావు. తెలివిగలవాడెవ్వడూ కొత్త కారు కొనడు. అందులో మొదటిసారి. నీకు డ్రైవింగ్ వచ్చా? కనీసం మా చెల్లెమ్మకు వచ్చా? మరి కొత్త కారు యాక్సిడెంట్ అయితేనో?"

'శుభమా అని కారు కొంటానంటే యాక్సిడెంట్ అంటాడు వీడెవడండి బాబూ" విసుక్కున్నాడు సుబ్బారావు.

"మిత్రమా! కాబోయే రుబ్బురోలు పాత్రమా! నీకు పాత కారే మేలు అని ఎందుకన్నానంటే కొత్తకారు మూడు లక్షల పై చిలుకు అనుకుందాం. పాత కారు నాకు తెల్సి ఓ ముప్పై నలభై మధ్య వస్తుంది. ఎంచక్కా నీకు కారు వుంటుంది. నీ బ్యాంకు బ్యాలెన్సు అలాగే వుంటుంది" డి.అప్పారావు ఉరఫ్ డప్పారావుఉరఫ్ డబ్బారావు ఉవాచ.

"ఎందుకు పనికొస్తుంది? పిల్లకాయల రైలు ఆట, కారు ఆడుకున్నట్లు దాన్ని మనం తోసుకుంటూ ఆఫీసుకుపోయి ఓ చెట్టుకింద పెట్టి ఆఫీసు అయిపోగానే మళ్లీ తోసుకుంటూ ఇంటికి తీసుకురావడానికా" సుబ్బారావు వ్యంగ్యంగా అన్నాడు.

"అదే నాకు మండేది. మనకు తెలియదు. ఇంకోళ్ళు చెబితే వినేదిలేదు. వెనకటికి ఒకతను చెప్పాడు మావాడికి అన్నీ మంచి బుద్ధులే ఉన్నాయి, రెండే రెండు చెడ్డ బుద్ధులు తప్ప అని"

"ఏంటోయ్ ఆ బుద్ధులు?"

"ఒకటి తనకు తెలియదు. రెండు ఎవడు చెప్పినా వినే అలవాటు లేదు. మిగతా విషయాల్లో బంగారం" వెక్కిరించాడు.

"కొత్త కారు కొంటే యాక్సిడెంటు అవుతుందంటావు. మరి ఇన్సూరెన్సు ఉంటుందిగా" ధర్మ సందేహం వ్యక్తం చేసాడు సుబ్బారావు.

"ఆ ఉంటుంది. నువ్వు పోతే నిన్ను నమ్ముకున్న వాళ్ళు బాగా సుఖపడతారు" ఇకిలిస్తూ చెప్పాడు డబ్బారావు.

"సరే సెకండ్ హ్యాండ్ కారుకు యాక్సిడెంట్ కాదా?"

"ఎందుకవుతుంది? దానికి రోడ్డుమీద అనుభవం వుంది కాబట్టి ఒళ్ళు దగ్గర పెట్టుకుని నడుస్తుంది మరి"

"నిజమేకానీ సంఘంలో మన పరపతి తిరుపతికి పోదా? మనమేంటి మన స్టేటస్ ఏంటి?" ఆలోచనలో పడ్డాడు సుబ్బారావు.

"నీ దగ్గర బ్యాంకు బాలెన్స్ లేకపోయినా నీ పరపతి తిరుపతికే కాదు, వైకుంఠానికే వెళ్లిపోతుంది. ఇంకో విషయం ఆలోచిద్దాం. కొత్త కారులో పెట్రోలు పొయ్యడానికి నెలకు ఎంత లేదన్నా రెండువేలు ఖర్చు కాదూ"

డప్పారావుఎక్కడ నొక్కాలో అక్కడ నొక్కుతున్నాడు.

"ఆ.. ఇంకా ఎక్కువే రావొచ్చేమో! తిరిగేదాన్నిబట్టి"

"ఇంట్లో కారుంటే తిప్పకుండా ఊరుకుంటారా? మా చెల్లెమ్మ ఊరుకోనిస్తుందా? అయినా కారు కొనేది షికారుకు పోవడానికేగా. నికార్సుగా ఇంట్లో పార్కు చేయడానికి కాదుగా!"

"అయితే ఏంటట?" విసుగొచ్చి అడిగాడు.

"పాత కారు కొని మిగిలిన ఆ కొత్త కారు డబ్బును వడ్డీలకు తిప్పావే అనుకో నెలకు మూడునాలుగు వేలు వస్తుంది. ఆఖరికి నాలాంటి తలమాసిన వెధవకు రూపాయి వడ్డీకిచ్చినా" రామబాణం వదిలాడు.

సుబ్బారావు ఆ కారు లాజిక్కుకు గిలగిల కొట్టుకున్నాడు.

డబ్బారావుకు ఇన్ని తెలివితేటలున్నాయని అప్పుడే తెల్సి వచ్చింది. ఊరికే డబ్బాలో గులకరాళ్ళు వేసినట్లు వాగడమే వచ్చనుకున్నాడు. కానీ ఇంత ఇదిగా ఆలోచించగలడని ఎప్పుడూ కలగనలేదు.

"అందరూ మనలా ఆలోచిస్తే ఇంక కొత్త కారు ఎవరు కొంటారు?" సుబ్బారావుకు అనుమానం పొడసూపింది.

"అందరికీ నాలాంటి సలహాలిచ్చే జీనియస్సులుండరుగా?" అంటూ అతని అనుమానాన్ని నివృత్తి చేసాడు డబ్బారావు.

సుబ్బారావు అలా కనిపిస్తాడుగానీ అతనికి కొన్ని మొగబుద్ధులున్నాయి. వాటిల్లో ఒకటి ఫైనాన్షియల్ విషయాల్లో పెళ్లాన్ని అస్సలు సలహా అడగకూడదని. సంపాదించేవాడు మొగాడు అయినప్పుడు దాన్ని ఎందుకు అడగాలి?

అందుకని రెండు రోజుల్లో డబ్బారావుకు తెల్సిన బ్రోకరు ద్వారా ఓ సెకండ్ హ్యాండు కారును ముప్ఫయివేలకు కొనేసాడు. ఆ ఓనరు తెచ్చి కారును ఇంటి ముందు పార్కు చేసేసాడు. ఎంచక్కా వెళ్లిపోయాడు కీ కారులో వదిలేసి.

"ఏమండోయ్! అలా బెల్లంకొట్టిన రాయిలా అలా చూస్తూ నిలబడతారేం. వాడెవడో కారును మనింటి ముందు పార్కుచేసి వెళుతున్నాడు. మనకు అడ్డం కాదూ. ఇంకెక్కడన్నా పెట్టుకోమనండి"గయ్‌మని లేచింది అప్పలమ్మ.

భర్త చేతకానితనం మీద ఆమెకు అపారమైన నమ్మకం వుంది. ఆమె అభిప్రాయం ప్రకారం అతను నోట్లో వేలెట్టినా కొరకలేడు. తను కాబట్టి సర్దుకుపోయి సంసారాన్ని లాగిస్తున్నది.

కృష్ణ పరమాత్మలాగా చిద్విలాసంగా నవ్వాడు సుబ్బారావు.

అప్పలమ్మకు ఆ నవ్వు వెటకారంగా గొడ్డుకారం పూసినట్లయింది.

"అయ్యో ! నేనేమన్నా అంటే లోకులు గయ్యాళీ అని అంటారు. చెట్టంత మొగాడివి నువ్వు జెండా కర్రలా నిలబడి ఉండగా పరాయి మొగాళ్లమీద ఏమని లేవను?" అంటూ గయ్‌మని అతనిమీదకి లేచింది.

"అదికాదే తిక్కదానా! ఆ కారు మనదేనే? ఇవ్వాళ ముహూర్తం బాగుందని ఇక్కడ పెట్టేసి వెళ్లిపోయాడు" నవ్వుతూ చెప్పాడు.

"ఇంకోసారి చెప్పండి. కారు దానం తీసుకున్నారా? ఇనుము కదండీ. శని చుట్టుకుంటుందంటారు. అసలే శనివారం కూడా ఇవ్వాళ" అతని పిసినారితనానికి వాపోయింది అప్పలమ్మ.

"అదికాదే. ముప్ఫయివేలు పెట్టి ఆ కారు కొన్నానే" అంటూ ఏదో చెప్పబోతున్నాడు సుబ్బారావు కారు వైపు చూస్తూ.

ఇంతలో ఢమ్ అని శబ్దం వస్తే తల వెనక్కి తిప్పి చూసాడు. అప్పలమ్మ చాపచుట్టలా కింద పడిపోయింది.

"ఒసే బాబ్బీ తన్నేస్తావా ఏమిటి?" అంటూ కంగారుగా లోపలికిపోయి ఓ బిందెతో నీళ్లు తెచ్చి ఆమెపైన గుమ్మరించాడు.

చీరంతా తడిసిపోయి జుత్తు తడిసిపోయి ఇల్లు తడిసిపోయి ఆమె లేచి కూర్చుంది.

హాచ్ అని గట్టిగా తుమ్మింది. ఆ అదురుకు సుబ్బారావు పడబోయి నిలదొక్కుకున్నాడు.

"ఏంటండీ మీరనేది? మీరు కారు కొన్నారా? స్కూటర్‌లో పెట్రోలు ఎవడు పోస్తాడా అని రోజూ ఎదురుచూసే రకం. అలాంటిది కారులో పెట్రోలు ఎవరు పోస్తారండీ దేవుడోయ్" దీర్ఘం తీసింది.

"నీ మొహం ఎవరూ పోయని రోజు మనమే పోసుకుంటాం. కారుంటే ఆ గౌరవమే వేరనుకో. వంద ఇచ్చేవాడు మూడొందలు ఇచ్చిపోతాడు" తన దురాలోచన, దూరాలోచన చెప్పాడు.

కాసేపటికి స్థిమితపడి కారును పరిశీలించింది అప్పలమ్మ.

"బాగుందా?" పొంగిపోతూ అడిగాడు సుబ్బారావు.

"ఛ్థూ..." అని ఉమ్మేసింది.

## రాక్షస మొసలి అవశేషాలు

రెండు ఫ్రెంచ్ యూనివర్శిటీలకి చెందిన 12మంది శాస్త్రజ్ఞుల బృందానికి పెరూలోని అమెజాన్ అడవుల్లో ఇటీవల ఒక పెద్ద మొసలి అస్థిపంజరం దొరికింది. దాని పుర్రెని, పళ్లని పరీక్షించగా ఆ మొసలి పొడవు 41 మీటర్లు, తల పొడవు 1.3 మీటరు, బరువు తొమ్మిది టన్నులు వరకూ ఉండి వుంటుందని అంచనా. ఆ అస్థిపంజరాన్ని పెరూలోని నేషనల్ మ్యూజియమ్‌లో భద్రపరచడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయిట.

## బౌద్ధ దేవాలయాల్లో ఎంబియేలు

ఇప్పుడు చైనాలో ప్రతీదీ ఒక వ్యాపారం అయిపోయింది. బౌద్ధ భిక్షువులకి ఆధునిక వ్యాపార సూత్రాలు బోధిస్తున్నారు. షాంఘైలోని జియోటోంగ్ యూనివర్శిటీ వారు ఆరునెలల ఎంబియే కోర్సుని బోధిస్తున్నారు. బౌద్ధులలో యువకులుంటారు, వృద్ధులుంటారు. ఈ ఆధునిక యుగంలో వాళ్ల వేషభాషల్లో, ఆహారపు అలవాట్లలో, జీవనశైలిలో తేడాలుంటాయి. వీటన్నిటినీ దృష్టిలో పెట్టుకుని అందర్నీ సంతృప్తి పరిచేలా దేవాలయాన్ని, మఠాన్ని నిర్వహించడంలో భిక్షువులకి మార్కెటింగ్‌లో కావాల్సిన మెళకువలు నేర్పుతున్నారట.

-తటవర్తి




"ఇది ఏం కారండీ. పెయింటింగ్ సరిగ్గాలేదు. సీట్లు చిరిగిపోయి ఉన్నాయి. టైర్లు అరిగిపోయి ఉన్నాయి. ఛస్తే ఈ కారు నేను ఎక్కను. మీకు సిగ్గులేకపోయినా ఫలానా సుబ్బారావు పెళ్ళాంగా నాకు సిగ్గుండాలి కదా కారు ఎక్కడానికి?'' అప్పలమ్మ తన అమూల్యమైన అభిప్రాయం వెలిబుచ్చింది.

దాంతో సుబ్బారావుకు ఎక్కడలేని నీరసం ముంచుకొచ్చింది.


"నీ కోసమే కదే ఈ కారు కొంది. నా పక్కన నిన్ను కూచోపెట్టుకుని ఊరంతా కారులో షికారు చేద్దామని గదా స్టైల్‌గా ఇప్పుడు నువ్వు కూర్చోనంటే నా పక్కన ఎవర్ని కూర్చోబెట్టుకుని తిరగాలి? అయినా ఎవరు ఒప్పుకుంటారు కనుక'' వాపోయాడు సుబ్బారావు.

"అటువంటి పిచ్చి వేషాలు వేస్తావేమో! నేను వెంటనే ఏ నుయ్యో గొయ్యో చూసుకుంటా. నా చావుకు కారణం ఈ సెకండ్ హ్యాండ్ కారు సుబ్బారావు అని రాసి పెట్టి'' రౌద్రంగా అంది అప్పలమ్మ.

## హృదయస్పందన



సినిమా అంటే సృజనాత్మకతకి అద్దం పట్టాలి. కొత్తదనంతో జనాన్ని థియేటర్ల వైపు పరుగులు తీయించాలి. అయితే ఇప్పుడు వస్తున్న చిత్రాలు అంతగా జనాదరణ పొందడం లేదు. తమ్మారెడ్డి భరద్వాజ దర్శకత్వంలో రూపొందిన చిత్రం 'బుల్లెట్' జనం ముందుకి వస్తోంది. శివబాలాజీ, సింధుతులానీ హీరో, హీరోయిన్లుగా నటించిన ఈ చిత్రం జనం బాగా ఆదరిస్తారని అంటున్నారు. కులశేఖర్ పాటలు అందర్నీ అలరిస్తాయిట. చూద్దాం! ఈ బుల్లెట్ జనం హృదయాల్లోకి ఎలా దూసుకుపోతుందో!




"అప్పి! ముందొక్కమాట చెప్పొచ్చు కదుటే'' కాళ్లబేరానికొచ్చాడు.

"సుబ్బీ! నాకు ఒక్క ముక్క ముందు చెప్పావా కారు కొనేముందు''

"లేదు నిన్ను సర్‌ప్రైజ్ చేద్దామని.''

"నా పిండాకూడు...నా బ్రతుక్కి అదొక్కటే తక్కువ''

"ఇప్పుడేం చావమంటావే అప్పీ ప్లీజ్''

"నేను కాలు పెట్టాలంటే ఇది కొత్తకారులా తయారుచెయ్యి. తళతళలాడుతూ ఉండాలి. నాకిష్టమైన పసుపురంగు కొట్టించాలి'' అంటూ కొన్ని సూచనలు, సలహాలు జారీ చేసింది అప్పలమ్మ.

హోమ్ మినిస్టర్ ఆర్డరు కాబట్టి ఆఘమేఘాలమీద డబ్బారావుని పట్టుకుని ఓ కుర్రకారు మెకానిక్కుని తక్కున దొరకపుచ్చుకుని తనకేం కావాలో సెలవిచ్చాడు.

ఆ కుర్రకారు మెకానిక్కు నిక్కుతూ, నీలుగుతూ దాన్ని నడిపి చూసి కాగితం మీద ఓ పెద్ద లిస్టు తయారుచేసాడు.

"సారూ...ఓ ముప్పయి వేలు పెడితే ఇది కొత్తకారు బాబులా తయారవుతుంది''

ఆ మాట వినేసరికి గుడ్లు తేలేసాడు సదరు సుబ్బారావు.

పరిస్థితి గమనించిన డబ్బారావు రంగప్రవేశం చేసి బేరంలోకి దింపాడు. ఓ అరగంట బేరంచేసిన తరువాత కుర్రకారు మెకానిక్కు చెప్పాడు "బ్యాటరీ కొత్తది కొనద్దులెండి. రీకండిషనింగ్ బ్యాటరీ వేస్తాను. డబ్బులు తగ్గుతాయి. అంతా కలిపి పాతిక తక్కువ కాదు'' తేల్చి చెప్పేసాడు.

డబ్బారావు సుబ్బారావుతో ఊఁ అనిపించి కుర్రకారు మెకానిక్కుకు కారు అప్పగించి లాక్కొచ్చాడు సుబ్బారావుని ఇంటికి.

"చెల్లెమ్మను దేవేరిలా ఊరంతా తిప్పాలంటే ముందు నీకు డ్రైవింగు రావాలిగా. లేకపోతే డ్రైవరును పెట్టుకుంటావా?'' డబ్బారావు అడిగాడు.

"డ్రైవరా? ఓర్నాయనో వాడ్ని పోషించడానికే నా జీతం సరిపోదు'' మిత్రుల అనుభవాలు విన్న సుబ్బారావు అదిరిపడ్డాడు అవి మనసులో గుర్తు చేసుకుంటూ.

"అయితే నువ్వు వెంటనే నాకు తెల్సిన గోవిందా డ్రైవింగ్ స్కూల్లో చేరి కారు నడపడం నేర్చుకో. ఈలోగా నీ కారు నీ ఇంటిముందు కొచ్చేస్తుంది''

★★★

ఆ ప్రకారంగా సదరు సుబ్బారావు కొన్ని వేలు పోసి కారు డ్రైవింగ్ నేర్చుకున్నాడు.

సూక్ష్మగ్రాహి కాబట్టి ఓ పదిహేను రోజుల్లో కారులోని మెళకువలు ఇట్టే పట్టేసాడు.

కట్టింగులు, ఫోజులు అన్నీ నేర్చుకున్నాడు.

తన స్వంత కారు కోసం కుర్రకారు మెకానిక్కు చుట్టూ తిరగడం హాబీగా మారిపోయింది కొన్నాళ్ళు.

చివరికి అప్పలమ్మ పూజలు ఫలించి సుబ్బారావు కలలు ఘనీభవించి కుర్రకారు మెకానిక్కు తెచ్చిన కారు ఇంటి ముందు పెట్టాడు.

చెప్పడం మరచిపోయాను. ఈలోగా సుబ్బారావు కొంత చేతి చమురు వదిలించుకుని ఇంటిముందు కారు షెడ్డు తయారుచేయించాడు. గౌండాలు గూండాలుగా, గ్రిల్లు వర్కర్లు థ్రిల్లుతో డబ్బు దోచేసారు.

తన పసుపురంగు కారును చూడగానే అప్పలమ్మ ఎగిరి గంతేసి సుబ్బారావును వాటేసుకుంది.

బక్కప్రాణి సుబ్బారావు దభేలున క్రింద పడిపోయాడు. అతనిమీద ఆమె పడింది.

కాసేపుయమపురి అంచుదాకా టిక్కెట్టు లేకుండా ప్రయాణం చేసి

వెనక్కి వచ్చాడు.

వెంటనే హారతి పళ్లెం, టెంకాయ, నిమ్మకాయలు పట్టుకొచ్చింది.

"ఏవండీ! కారుకు దిష్టి తీద్దాం. అందరి కళ్ళు దీనిపైనే వుంటాయి" అంటూ కారు టైర్ల క్రింద నిమ్మకాయలు పెట్టింది.

టెంకాయను కారు చుట్టూ తిప్పుతూ అలవోకగా రోడ్డుమీద కొట్టింది. ముక్కలుగా కొబ్బరి రోడ్డుమీద పడగా దానికోసం కాచుకున్న పిల్లకాయలు ఏరుకున్నారు.

ఆ తరువాత హారతి ఇచ్చింది.

"అప్పీ! ఎదురురావే" అంటూ సుబ్బారావు కారు లైట్లు వెలిగించి బండి స్టార్టు చేసాడు.

ఒక్కసారి ముందుకు ఉరికింది.

అప్పలమ్మ పైకి రాబోయింది కారు. ఆమె కెవ్వున కేక పెడుతూ తప్పుకుంది.

కొంచెంలో ఎదురుగా వున్న పోలుకు కొట్టుకోబోయింది. సుబ్బారావు బ్రేకులు వేసి ఆపేసాడు.

ఓ రోజు సుబ్బారావు అప్పలమ్మను కారులో ఎక్కించుకుని బయలుదేరబోయాడు. ఎంత ప్రయత్నించినా ఇంజను స్టార్టు కావడంలేదు.

అటుగా స్కూలు పిల్లకాయలు పోతుంటే కారు తొయ్యమని అడిగాడు.

ఓ అయిదారుమంది బలవంతాన కారును తోసారు స్టార్టయింది. విజయగర్వంతో కారును తోలాడు సుబ్బారావు. సినిమాకు తీసుకుపోయాడు.

తీరా వచ్చేటప్పుడు ఇతే తంతు. వాళ్లను వీళ్లను బ్రతిమాలి కారు నెట్టించుకుని స్టార్టు చేయించుకున్నాడు.

***

మళ్లీ మెకానిక్కు మొహం చూసింది కారు.

అయినా అడపాదడపా స్టార్టింగ్ ట్రబుల్ ఇస్తూనే వుంది.

కొత్త పెళ్లాం, కొత్త కారు స్టార్టింగ్ ట్రబుల్ ఇస్తూనే వుంటాయి అని సర్ది చెప్పుకున్నాడు.

ఓరోజు పెళ్లాంని వెంటేసుకుని అలంపురానికి బయలుదేరాడు ఓ పాతిక కిలోమీటర్లే కదాని.

హైవేమీద కారు తోలడం, ఎదురుగుండా లారీలు, బస్సులు మీద మీద కొచ్చేస్తున్నాయి.

అప్పలమ్మ ఆనందంతో తేలిపోతూ అతని ఒడిలో వాలిపోతున్నది. చల్లగాలికి అప్పలమ్మ చల్లని మెత్తని చేతి స్పర్శకు స్వర్గంలో తేలిపోతున్నాడు. ఇంతలో ఎదురుగా మోటారు సైకిల్‌మీద కాలేజీ స్టూడెంట్లు బస్సును ఓవర్‌టేక్ చేస్తూ ర్యాష్‌గా వచ్చారు మీదకి.

కంగారులో వాళ్లని తప్పించబోయి రోడ్డు ప్రక్కనున్న చెట్టుకు కారును గుద్దించాడు.

లక్కీగా పెద్ద గాయాలేమీ తగల్లేదు.

"నా మంగళసూత్రం గట్టిగా వుంది కాబట్టి బ్రతికిపోయాం" తేరుకున్న తరువాత అప్పలమ్మ కళ్లనీళ్లతో చెప్పింది.

ఆ కారును అక్కడ్నించి తేవడం మెకానిక్కు షెడ్డుకు పంపడం, మళ్లీ ఓ పదివేలు ఖర్చు పెట్టుకోడం, అదొక ప్రహసనం అయింది.

ఈలోగా అప్పలమ్మకు ఇరుగుపొరుగు అమ్మలక్కలు ఓ పాత కబురు అందించారు.

ఆ కారు అమ్మిన ఆనందరావుకు ఆ కారు అచ్చిరాలేదట. ఓసారి భయంకరమైన యాక్సిడెంటులో చావుతప్పి కన్ను లొట్టబోయిందిట. పైగా అడపాతడపా రిపేర్లతోటి నానాతిప్పలు పెట్టిందిట. అందుకే అతను కారు చౌకగా దాన్ని వదిలించుకున్నాడట!

***

రిపేరు అయి వచ్చిన తరువాత సుబ్బారావు హుషారుగా పిల్చాడు పెళ్లాన్ని. "ఏమేవ్! కారు రెడీ, నేను రెడీ. అహోబిలం పోయి వద్దామా"

"నేను ఛస్తే ఆ కారు ఎక్కను. బ్రతికుంటే బలుసాకు తిని బ్రతకవచ్చు. దాన్ని వెంటనే అమ్మివేయండి. అది అచ్చిరాని కారట" అంటూ తను సేకరించిన విషయాలన్నీ పూస గుచ్చినట్లు చెప్పింది. ఇంక సుబ్బారావు దాన్ని అమ్మకానికి పెట్టాడు. తిరిగాడు మెకానిక్కు చుట్టూ, బ్రోకర్ల చుట్టూ, కొన్న ఖరీదు రిపేర్లు కలిపి ఎనభైవేలయితే అది పాతికవేలకు అమ్ముడుపోయింది.

సుబ్బారావు గుండెలు బాదుకుంటే అప్పలమ్మ మటుకు ప్రాణాలు మిగిలినందుకు సంతోషించింది.

★

## కొత్త అవతారం



నటిగా, డైరెక్టర్‌గా, నిర్మాతగా, కాస్ట్యూమ్స్ డిజైనర్‌గా బహుముఖ పాత్రలు పోషించిన జాతీయ అవార్డు గ్రహీత సుహాసినీ మణిరత్నం ఇప్పుడు తమిళ చిత్రాల్లో నటిస్తోంది. నటుడు ధనుష్ తల్లిగా ఆమె ఓ చిత్రంలో నటిస్తోంది. 'షాక్' చిత్రంలో నటించిన తర్వాత తనకి అవకాశాలు సరిగ్గా రాలేదంటోంది. హీరోకి తల్లిగా నటించడం వల్ల ఇమేజ్ ఏమీ దెబ్బతినదని అంటూనే తల్లి పాత్ర చేయడం ఆషామాషీ కాదంటోంది సుహాసినీ. మొత్తానికి ఈమె కొత్త అవతారంతో జనం ముందుకి వస్తోందన్న మాట.

